జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం, మార్చి 15, 2024 పేజీలు - 8



### ప్రజా సమస్యల పరిష్కారమే
# ప్రధాన ధ్యేయం
### పార్టీలకతీతంగా పనిచేస్తా

- తాగు, సాగునీటి ఇబ్బందులు తీరుస్తా
- నిధులు మంజూరు చేయించే బాధ్యత నాదే
- విద్యకు సర్కారు అధిక ప్రాధాన్యం
- వైద్య పరంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటాం
- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్, మార్చి 14, (ప్రజా జ్యోతి): పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గ్రామాల్లో తాగునీటికి ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. గురువారం సైదాపూర్ మండలం వెన్కపల్లి గ్రామంలో మండలానికి సంబంధించి దాదాపు కోటి రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శంకుస్థాపన చేశారు. అమ్మన గుర్తి గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో చేపట్టనున్న 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వెన్కపల్లిలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి కోసం ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం దాదాపు మిగతా 8లో..





### అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు
# పాఠశాల నిర్వహణ బాధ్యతలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు
- జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి
- యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి –14:రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం మిగతా 8లో..

# మంత్రి పొన్నంను బాదునాం చేసే కుట్ర
### నిజాయితీగా వ్యవహరిస్తున్న పొన్నంపై విషం చిమ్ముతున్న దెవరు?

- అక్రమలపై ఆదేశిస్తే ఇంత అక్కసా
- 13 ఎకరాలు కొట్టేసేందుకు మాస్టర్ ప్లాన్
- సామాజిక కార్యకర్త పేరిట డ్రామాలాడుతున్నది ఎవరు?
- అనర్హులకు పట్టాలిచ్చినప్పుడు అడ్డుకోలేదు ఎందుకు
- గంగుల కమలాకర్ కాలనీ" నామకరణానికి ఏర్పాట్లు "
- కరీంనగర్ లో జర్నలిస్టుల వర్గాల్లో ఆందోళన



కరీంనగర్ బ్యూరో (ప్రజాజ్యోతి ): జర్నలిస్టుల పట్టాల విషయం పై, అవకతవకల విషయం పై నిజాయితీగా వ్యవహరిస్తున్న పొన్నంపై ఒక వర్గం కుట్ర చేసి బదునం చేసే పనిలో పడ్డారు. అనర్హలను తొలగించి వారి స్థానంలో అర్హులైన జర్నలిస్ట్ లకు ఇంటి జాగలు ఇవ్వాలని ప్రయత్నించిన మంత్రి మిగతా 2లో..



### ఓడెడ్ వంతెన
# పూర్తయ్యేది ఎన్నడో?

- ఏడేళ్లు గడిచిన పూర్తికాని పనులు
- అధికారులు పాలకుల నిర్లక్ష్యం
- వంతెన పూర్తయితే తగ్గనున్న దూర భారం
- ఉమ్మడి కరీంనగర్ వరంగల్ వాసులకు ఉపయోగం

మంథని, మార్చి 14 (ప్రజా జ్యోతి) : పెద్దపల్లి – వరంగల్ జిల్లాల మధ్య ముత్తారం మంథని మండలం ఓడెడ్ గ్రామాన్ని ఆనుకుని ఉన్న మానేరు నదిపై నిర్మించ తలపెట్టిన వంతెన నిర్మాణం ఏడేళ్లుగా కొనసాగుతూనే ఉంది.అధికారుల అలసత్వం పాలకుల నిర్లక్ష్యం వల్ల బాలారిష్టాలు దాటడం లేదు. 2016 ఆగస్టు 4న అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అప్పటి మంథని ఎమ్మెల్యే ప్రస్తుత జడ్పీ చైర్మన్ పుట్ట మధు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ. 47.7 కోట్లు మంజూరు చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే దూరభారాలు తగ్గుతాయని ఆశించిన ఈ రోజు జిల్లాల ప్రజలకు నిరాశే మిగతా 2లో..



### ఎన్నికల విధులను
# నిజాయితీగా నిర్వహించాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
### సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల, మార్చి 14, (ప్రజా జ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, ష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతిఅన్నారు. గురువారం మిగతా 8లో..

# మంత్రి పొన్నంను బాదునాం చేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

పొన్నం ప్రభాకర్ పై విషం చిమ్ముతున్న దెవరు? అక్రమలపై ఆదేశిస్తే ఇంత అక్కసా, జర్నలిస్ట్ ల పేరిట ఇచ్చినట్లే ఇచ్చి 13 ఎకరాలు కొట్టేసేందుకు మాస్టర్ ప్లాన్ చేసింది ఎవరూ? సామాజిక కార్యకర్త పేరిట మంత్రి పొన్నం పై డ్రామాలాడు తున్నది ఎవరు?. వారు అనర్హులకు పట్టాలిచ్చినప్పుడు అడ్డు కోలేదు ఎందుకు చర్చ కరీంనగర్ లో జోరందుకుంది. ఒక వర్గం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఈ కుట్ర వెనుక ఒక ప్రముఖ ప్రతిపక్ష పార్టీ ప్రజాప్రతినిధి హస్తం ఉన్నట్లు తెలుస్తుంది.

**కుట్ర వెనుక దాగి ఉన్న మతలబు**

జర్నలిస్టుల నివేషణ స్థలాల్లో జరిగిన అక్రమాలపై నిజాయితీగా వ్యవహరిస్తున్న రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై సామాజిక కార్యకర్త పేరిట విషం చిమ్ముతున్నదెవరు? తెర వెనక ఉంటూ వ్యవహారం నడుపుతున్న అగంతకుడు ఎవరు? అంటే అక్రమంగా 13.21 ఎకరాలు కొట్టాయాలని చూసిన అక్రమార్కుడే అని ఇట్టే అర్థమవుతుంది. పార్లమెంటు ఎన్నికలవేళ జర్నలిస్టుల నివేషణ స్థలాల పేరిట రాజకీయానికి తెర తీయడం దురదృష్టకరం. రాజకీయ లబ్ధికోసం గంగుల కమలాకర్ జర్నలిస్టుల నివేషణ స్థలాల సమస్యను వాడుకోవడం ఇక్కడ గమనించదగ్గ విషయం.

**"గంగుల కమలాకర్ కాలనీ" నామకరణానికి ఏర్పాట్లు "**

గంగుల కమలాకర్ మాటే మాకు శాసనం అన్నట్లు కొందరు జర్నలిస్టులు వ్యవహరించడమే సమస్య జటిలం అవ్వడానికి కారణం అవుతుంది. జర్నలిస్టుల కు ఇచ్చిన నివేషణ స్థలాల క్రెడిట్ గంగుల కమలాకర్ కే దక్కాలని ఆ జర్నలిస్టులు పట్టదలతో విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఆ ప్రాంతానికి "గంగుల కమలాకర్ కాలనీ" అని నామకరణం చేయడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. గంగుల పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నివేషణ స్థలాల కోసం పది సంవత్సరాలు ఆగిన జర్నలిస్టులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కాకముందే పొన్నం ప్రభాకర్ ను అభాసుపాలు చేయడానికి తెర వెనక కుట్ర చేస్తున్నది ఎవరో అర్థం చేసుకోవచ్చు. గంగుల ఆడుతున్న ఆటలో జర్నలిస్టులు పావులు కావడం దురదృష్టకరం.

**7.21 ఎకరాల భూ కబ్జాకు పన్నాగం**

మూడు సంవత్సరాలు ముప్పు తిప్పలు పెట్టి గంగుల కమలాకర్ తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికల షెడ్యూల్ కు ఒక రోజు ముందు హడావుడి చేస్తూ అక్రమాలకు తెరలేపి పట్టాల పంపిణీ చేశారు. మల్కాపూర్, చింతకుంట గ్రామ పరిధిలో 300 మంది జర్నలిస్టులకు 13.21 ఎకరాల స్థలాన్ని మంజూరు చేయాలంటూ ఎన్ ఓ సి కోసం ఈఎన్సీ కి దరఖాస్తు చేశారు. కానీ అసలు ట్విస్ట్ ఇక్కడే ఉంది. జర్నలిస్టులకు కేటాయించింది కేవలం 6 ఆరు ఎకరాలు మాత్రమే. మిగతా 7.21 ఎకరాల కోట్ల విలువ చేసే స్థలాన్ని కబ్జా చేయడానికి పన్నాగం పన్నారు. అర్హులైన సీనియర్ జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, గంగుల కమలాకర్ తోపాటు మేయర్ సునీల్ రావు వద్ద పనిచేసే వ్యక్తిగత సహాయకులకు, ప్రభుత్వ ఉద్యోగులకు పట్టాలు ఇచ్చి అక్రమాలకు తెర లేపారు. ఇదే కాకుండా ఇది వరకే నివేషణ స్థలాలు పొందిన జర్నలిస్టులకు రెండోసారి పట్టాలిచ్చి ఎన్నికలవేళ తనకు అనుకూలంగా వార్తలు రాసే విధంగా పన్నాగం పన్నాడు.

**ఎందుకు రభస**

కరీంనగర్ లో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయింపుల పేరిట గత అసెంబ్లీ ఎన్ని కల నోటిషికేషన్ జారీకి 24 గంటల ముందు హడాహుడిగా అందజేసిన జర్నలిస్ట్ డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరులో భారీగా అవకతవకలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. . ఇంటి స్థలాల ప్రోసీగిండ్ కాఫీలు అందుకున్న వారిలో అర్హులైన వారు కొందరైతే.. అనర్హులే ఎక్కువ వున్నారు. 10 నుండి పాతికేళ్ల వరకు చేస్తున్న నిరుపేద జర్నలిస్టులకు ఇవ్వకుండా , 25 రోజులు క్రితం రిపోర్టర్గా, ఫోటోగ్రాఫర్గా చేరిన వారికి డబల్ బెడ్రూం ఇండ్లు అందజేసిన ఘనత కరీంనగర్ లో కనిపిస్తోంది. జోర్నలిస్తుల పేరిట మాజీ మంత్రి ఇంట్లో పని చేసినోళ్లకు, అయన అనుచరులకు ఇంటి పట్టాలు ఇచ్చాడు. . అక్రిడిటేషన్ కార్డు లేని వారికి ఇంటి స్థలాల ప్రొసీడిరగ్ కాఫీలు అందజేశారు. ఓ రాజకీయ పార్టీ ఫోటో గ్రాఫర్గా, వ్యక్తిగత ఫోటోగ్రాఫర్లుగా పని చేసిన వారికి, పీఆర్వో లకు కూడా జర్నలిస్టుల ఇంటి స్థలాలు పేరిట డబుల్ బెడ్రూం ఇండ్లు అందజేశారు. సిద్దిపేట, పెద్దపల్లి, మంచిర్యాల, హైదరాబాద్ జిల్లాలో అక్రిడిటేషన్లు కార్డులు పోందిన వారికి కరీంనగర్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేశారు. పక్క జిల్లాలో పని చేసి రెన్నెళ్ల క్రితం కరీంనగర్ లో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కెటాయించారు. గతంలో ఇండ్ల స్థలాలు పొందిన జర్నలిస్టులకు మళ్లీ రెండోసారీ ఇంటి స్థలాలు కెటాయించారు. ఒక్కటి కాదు ఒక్కరికి నాలిగేసి, ఇదేసి పట్టాలు ఇచ్చారు. గత మంత్రి దగ్గర పనిచేసే ఒకడు దీనికంతా కారకుడనే విషయం అందరికి తెలిసిందే. మాజీ మంత్రిని కీలు బొమ్మగా చేసుకుని మంత్రి దగ్గర పని చేసే ఓ పాత్రికేయుడు తనకు ఇష్టం వచ్చిన వారికి ఇంటి స్థలాలు ఇప్పించాడు. 8 నుంచి 9 వరకు బినామీలా పేరిట ఇంటి స్థలాలు నొక్కేసాడు. 25 ఏండ్ల సుధీర్గ కాలం పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇవ్వకుండా 25 రోజుల కిందట జర్నలిస్టుగా చేరిన వారికి ఇంటి స్థలాలు అందజేశారు. దీంతో సీనియర్ జర్నలిస్టులు నివ్వరపోతున్నారు. ఇంత జరుతున్నా అంతా మా ఇష్టం అన్న రీతీలో వ్యవహరిస్తూ ఇష్టానుసారం జర్నలిస్టుల పేరిట ఇంటి స్థలాలు కెటాయించడం పట్ల కరీంనగర్ మీడియా రంగంలో తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇదేంటని ప్రశ్నిస్తే అడ్డుకుంటున్నారని . అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడ్డ విషయం తెలిసిందే.

10 ఏండ్ల నుంచి 25 ఏండ్లుగా జర్నలిస్టులుగా పని చేస్తున్న నిరు పేదలకు మొండి చేయి చూపారు. ఇది జర్నలిస్టుల కోటా కింద ఇవ్వడం లేదు. బీపీఎల్, వీకర్ సెక్షన్ కింద ఇస్తున్నాం. అంతా మా ఇష్టం మా ఇష్టమొచ్చిన వారికి ఎవరికైనా పేద కుటుంబాలకు ఇండ్లు అందజేస్తామని చెబుతూ దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారు. సరే బీపీఎల్ , వీకర్ సెక్షన్ కింద పేద కు టుంబాలకు డబల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారాంటే అదిలేదు. తహసీల్దార్ స్థాయి అధికారుల నుండి ప్రభుత్వ టీచర్లు, హెడ్మాస్టర్లు, వైద్య సిబ్బందికి , హెడ్నర్సులు, ఇలా 20 మంది ప్రభుత్వ ఉద్యోగులకు బీపీఎల్, వీకర్ కింద డబుల్ బెడ్రూం ఇండ్లు అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు డబల్ బెడ్రూం ఇళ్లు అందజేశారు. జర్నలిస్టుల పేరిట మంజూరైన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో తహసీల్దార్, డీటీ స్థాయి అధికారులున్నారు వారికి ఒక్కోక్కరికీ ప్రభుత్వం నుంచి రూ. 80 వేల నుండి రూ.1.50 లక్షల వరకు జీతాలు పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు కూడా బీపీఎల్ కింద డబుల్ బెడ్రూం ఇండ్లు పొందడం పలు విమర్శలకు దారి తీస్తోంది. ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులున్నారు. ఒక ప్రభుత్వ శాఖలో సూపరెండెంట్ స్థాయి అధికారి ఉన్నారు. ఉద్యోగులున్నారు. పక్క జిల్లాలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులున్నారు. నర్సులు, హెడ్ నర్సులు, స్టాప్ నర్సులున్నారు. ఇతర జిల్లాలో పని చేస్తున్న వారున్నారు. ఇతర జిల్లాలలో చేస్తున్న జర్నలిస్టులకు డబల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారు. నెల, రెండు నెలల క్రితం రోజుల క్రితం పత్రిక రంగంలోకి వచ్చిన వారికి డబల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పేరిట అక్రిడిటేషన్ కార్డులు లేని వారికి కూడా డబల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారు. అమెరికా లోని లండన్ లో ఉన్న వారికి కూడా కరీంనగర్ లో జర్నలిస్టుల పేరిట ఇంటి స్థలాలు ఇచ్చారంటే. ఏ స్థాయిలో అవకతవకలు జరిగాయో తెలుస్తోంది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పేరిట ప్రభుత్వ ఉద్యోగులకు , అనర్హులకు,డబుల్ బెడ్రూం ఇండ్లు కెటాయింపులపై కరీంనగర్లో జర్నలిస్టులు అందోళనకు కొనసాగుతోంది

న్యాయపోరాటాకి సిద్ధమైనారు. కోర్టులు, ఎన్ని కల కమిషన్ అధికారులను కలిపేందుకు సిద్ధమయ్యారు. నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమయ్యారు. ఈ తరుణం లో తెలంగాణ లో కాంగ్రెస్ అధికారం లో కి రావడం వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు లో జరిగిన అవకతవకలపై మంత్రి పొన్నం ఆరా తీశారు. ఇది జీర్ణించుకోలేక ఒక వర్గం మంత్రి పొన్నం ను టార్గెట్ చేసి బదునం చేసే పనిలో పడ్డారు. కుట్రలు,కుతంత్రాలకు పాల్పడుతున్నారు, తాజా గా మంత్రి పొన్నం పై సామాజిక కార్యకర్త పేరిట సోషల్ మీడియా లో ఒక కరపత్రం చక్కర్లు తిరుగుతోంది. దీని వెనుక కుట్ర చేస్తున్నది ఎవరనేది తెలియాల్సి ఉంది.

# ఓడెడ్ వంతెన పూర్తయ్యేది ఎన్నడో?

మొదటిపేజీ తరువాయి..

ఎదురవుతున్నది. ఉమ్మడి కరీంనగర్ వరంగల్ జిల్లాల ప్రజలు రాకపోకలు సాగించాలంటే హుజురాబాద్ లేదా పరకాల మీదుగా చుట్టూ తిరిగి పోవలసిన పరిస్థితి నెలకొని ఉంది. నిర్మాణ పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ పిల్లర్ల దశ వరకు నిర్మాణం చేసిన నిర్లక్ష్యం గ్రహణం వీడలేదు. నిర్మాణం పనులు ముందుకు వెళ్లక పోవడానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాటు నిధుల కొరత వెంటాడుతుందని అంటున్నారు.


**నిర్లక్ష్యం ఖరీదు ఏడేళ్లు**

ఓడేడ్ మానేరు బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఏడేళ్లు గడిచాయి. అయినా పనులు మాత్రం పిల్లర్ల స్థాయిని దాటికి ముందుకు వెళ్లలేదు. వంతెన నిర్మాణాన్ని దక్కించుకున్న కాంట్రాక్టర్ గడువు పొడిగిస్తూ జాప్యానికి కారణమవుతున్నారు. కనీసం 60 శాతం పనులు కూడా పూర్తి కాకపోవడానికి పాలకుల అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఈ వంతెనతో పాటే శంకుస్థాపన చేసిన ఖమ్మంపల్లి, తాడిచర్ల మానేరు నదిపై చేపట్టిన వంతెన నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం కూడా చేసుకున్నది. నత్త నడకన నడుస్తున్న బ్రిడ్జి నిర్మాణం పిల్లర్ల దశ చేరుకునేసరికి ఏడేళ్లు పడితే బ్రిడ్జి పూర్తి కావడానికి ఇంకా ఎన్ని ఏళ్లు పడుతుందో అంతుచిక్కని ప్రశ్నగా తయారైంది.

**60 కిలోమీటర్లు తగ్గనున్న దూరం**

బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఉమ్మడి వరంగల్ జిల్లాకు వెళ్లడానికి సుమారు 50 – 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రయాణికులకు, వాహనదారులకు దూరభారాలు తగ్గుతాయి.వాణిజ్య పంటల రవాణాకు మెరుగు పడనున్న రవాణా సౌకర్యం ఓడేడు, గరిమ్మిళ్ళపల్లి మానేరు నదిపై వంతెన నిర్మాణం పూర్తయితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గంలోని రైతులు పత్తి మిరప పంటలను వరంగల్ మార్కెట్ కు తరలించడానికి మార్గం సులభతరం అవుతుంది. వేసవికాలంలో మానేరులో వేసే తాతకాలిక మట్టి రోడ్డుపై ఎలాగోలా ప్రయాణం సాగిస్తున్న ప్రజలకు వర్షాకాలం వచ్చిందంటే ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ప్రత్యామ్నాయ మార్గం లేక మంథని, గోదావరిఖని, చెన్నూరు ప్రాంతాలవాసులు అటు భూపాలపల్లి, పరకాల మీదుగా లేదా కరీంనగర్, హుజూరాబాద్ మీదుగా వరంగల్ చేరుకోవలసిన పరిస్థితి ఉన్నది. ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ ఆమ్లెట్ విలేజ్ శాత్రాజ్ పల్లె గ్రామం మానేరు అవతల ఉండడంతో వ్యక్తిగత అవసరాలకు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి వెళ్లాలంటే మానేరు వరద అడ్డుపడుతోంది.

ఐటి మంత్రి శ్రీధర్ బాబు చొరవ పైనే ప్రజల ఆశలు ఏడేళ్లుగా నత్త నడకన సాగుతున్న మానేరు బ్రిడ్జి కావాలంటే మంథని ఎమ్మెల్యే ఐటీ పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపించి బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేందుకు పాలనాపరమైన చర్యలు తీసుకోవాలని మంథని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



# ప్రభుత్వ విప్ 'ఆది'కి రెడ్డి సంఘం సన్మానం



వేములవాడ, మార్చి 14, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి 16కులాల కార్పొరేషన్లలో భాగంగా రెడ్డి కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా వేములవాడ పట్టణ మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాజన్న గుడిముందు గంజి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ లకు పాలాభిషేకం చేసి, గుడి ముందు స్వీట్ల పంపిణి చేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు తెలిపి, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నియోజకవర్గం ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు బారాజు రమణారెడ్డి, నేరెడ్ల రాఘవరెడ్డి, గంజి జయపాల్ రెడ్డి, సంజీవరెడ్డిమల్లారెడ్డి, రాజిరెడ్డి, నాగరెడ్డి, కందిరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వంట గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 13: నిత్య అవసరాలకు వాడుకునే వంట గ్యాస్ కమర్షియల్‌గా వాడుతున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం నుంచి పడుకునే వరకు ఒక ఇంట్లో గ్యాస్ తో పని ఉంటది. నిత్యం గ్యాస్ లేనిదే ఇంట్లో ఎలాంటి పనులు కావు, అలాంటిది గ్యాస్ సిలిండర్ బుక్ చేస్తే గ్యాస్ ఇంటికి రావడానికి ఐదు రోజులు పడుతుంది. ఒక ఫాస్టుఫుడ్ సెంటర్ కానీ రెస్టారెంట్స్, హోటల్స్,టీ షాప్స్ కానివ్వండి ఒక గంటలో గ్యాస్ డెలివరీ చేస్తున్నారు. ఒక ఇంటికి గ్యాస్ సిలిండర్ డెలివరీ కావాలి అంటే మాత్రం ఐదు రోజులు టైం పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**బ్లాక్ లో రూపాయలు రూ 1200 కు అమ్మకం**

అక్రమంగా గ్యాస్ సిలిండర్స్ బయట 1200 రూపాయలకు అమ్ముకుంటున్నారనీ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా గ్యాస్ ఏజెన్సీస్ లకు తెలిసి నడుస్తుందా లేక గ్యాస్ డెలివరీ చేసే బాయ్స్ చేస్తున్నారా అన్నది ప్రశ్నార్థకం. దీనికి సంబంధించిన అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉండి చోద్యం చూస్తున్నారు అని అధికారుల మీద ఆరోపణలు వస్తున్నాయి. వారు చర్యలు తీసుకోకపోవడమే కాకుండా అసలు ఎలాంటి గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేయడం లేదనీ దీనివలన రోజు రోజుకు గ్యాస్ సిలిండర్ల అక్రమ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఇది ఇలా పోగ గ్యాస్ డెలివరీ చేసిన బాయ్స్ మాత్రం అక్రమంగా అడ్డగోలుగా సంపాదిస్తున్నారు.

**హోమ్ డెలివరీపై రూ 30 చార్జీ అధనం.**

ఇంటికి వచ్చి గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తే బిల్ మీద ఉన్నదాని కంటే 30 రూపాయల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. ఒకవేళ ఇవ్వకుంటే గ్యాస్ సిలిండర్ లేట్ గా డెలివరీ చేయడం, లేదంటే మేము వచ్చాము మీ ఇంటికి డోర్ లాక్ ఉంది అని రోజులు గడుపుతూ ఆలస్యంగా డెలివరీ చేస్తున్నారు. ఒకవేళ ఫోన్ చేసి ఇంకా గ్యాస్ డెలివరీ కాలేదు అని అడుగుతే, అవునండి అటు వైపు ఎం డెలివరీలు లేవు మీ ఒక్కదానికోసం రాలేము ఒక రోజు కానీ రెండు రోజులు కానీ టైం పడుతదనీ సమాధానం చెప్తున్నారు అని ప్రజలు బాధ వెళ్ళబుచ్చుకుంటున్నారు. ఇలా చేయడం వలన సామాన్య ప్రజలకూ సరైన టైం లో గ్యాస్ సిలిండర్ అందకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నాం అని చెప్తున్నారు.

**ముడుపుల మత్తులో అధికారులు..**

నిత్య అవసరాలకు వాడుకునే వంట గ్యాస్ కమర్షియల్ గా వాడుతుంటే ఉన్నత అధికారులు నిద్ర మత్తులో ఉన్నారా లేక ముడుపుల మత్తులో ఉన్నారా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వంట గ్యాస్ అక్రమంగా అమ్ముతుంటే ఎందుకు అధికారులు పట్టించుకుంటా లేరు అంటే ఎంతో కొంత అధికారులకు కూడా ముడుపులు అందడం వల్లనే ఎలాంటి తనిఖీలు చేయకుండా నిద్ర పోతున్నారు అని ఆరోపణలు వెళ్ళువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వంట గ్యాస్ సిలిండర్స్ ను కమర్షియల్ వాడుతున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్



**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన మండల గిరిజన నాయకులు**

కోనరావుపేట మార్చి 14 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో అందులో గిరిజనులకు ప్రత్యేక కార్పొరేషన్ సేవాలాల్ మహారాజులు లంబాడా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని గిరిజన నాయకులు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ లంబాడ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్, ఇస్లావత్ రాజు నాయక్, వాల్యా నాయక్,సంతోష్ నాయక్, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ 'ఆది'కి ఆర్యవైశ్య సంఘం సన్మానం

**కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం**



వేములవాడ, మార్చి 14, (ప్రజాజ్యోతి): వేములవాడ వైశ్య సంఘం ఆధ్వర్యంలో వేములవాడ శాసనసభ్యులు సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యకార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘము నాయకులు తాటికొండ పవన్ కుమార్, ఎర్ర శ్రీనివాస్, కొత్త అనిల్, గజవాడ శ్రీనివాస్, అల్లాడి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల పై ముగిసిన శిక్షణ తరగతులు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజశేఖర్**



జమ్మికుంట, మార్చి14( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ సెంటర్ (టీఎస్ కేసి) ఆధ్వర్యంలో రెండు రోజులపాటు విద్యార్థులకు శిక్షణ తరగతులను నిర్వహించమని గురువారం తో శిక్షణ తరగతులు ముగిశాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజశేఖర్ అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించేందుకు గాను ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ అంశాలపై తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) నుంచి నిశాంత్ గారు విచ్చేసి బుధ, గురువారాల్లో శిక్షణ ఇచ్చారని అన్నారు. ఈ శిక్షణ తరగతులు భవిష్యత్తులో విద్యార్థుల కు బాగా ఉపయోగకరంగా ఉంటాయని, వినడమే కాకుండా వీటిపై రోజు సాధన అవసరమని వారు విద్యార్థులకు సూచించారు. టి ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ బి. సువర్ణ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు వినడం ద్వారా పోటీ పరీక్షలలో సమయం ఆదా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ కే మెంటర్ ఆర్. శ్రీకాంత్ తో పాటు సుమారు అరవై మంది విద్యార్థులు పాల్గొన్నారు..



## వినియోగదారుల హక్కులు తెలుసుకోవాలి

**--అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్**
**--కరపత్రాల ఆవిష్కరణ**

రాజన్న సిరిసిల్ల, మార్చి 14, (ప్రజాజ్యోతి): వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పేర్కొన్నారు. జాతీయ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సిరిసిల్ల వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. మూల్యం చెల్లించి వస్తువులను కొనుగోలు చేసినా, సేవలను పొందినా అందరూ వినియోగదారులేనని, ఆన్లైన్, ఆఫ్లైన్ , మల్టీలెవెల్
మార్కెటింగ్ తదితర విధానాల ద్వారా వస్తువులు కొనుగోలు చేసినా అందరూ వినియోగదారులేనని వివరించారు. అనంతరం సిరిసిల్ల వినియోగదారుల సంఘం బాధ్యులు మాట్లాడారు. వినియోగదారుల రక్షణ చట్టం –2019 అంశాలను వివరించారు. నాణ్యమైన సరుకులు పొందే హక్కు,ఎంపిక చేసుకొనే హక్కు, సమాచారం పొందే హక్కు, ఫిర్యాదు చేసే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు లపై వివరించారు. ఈ చట్ట పరిధిలోకి బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, జీవిత బీమా సంస్థ, రైల్వే, ఎయిర్లైన్స్, ట్రాన్స్పోర్ట్ సర్వీసు, కొరియర్, విద్యుత్ సంస్థ, హౌజింగ్ బోర్డు, టెలిఫోన్ డిపార్టుమెంట్, గ్యాస్ కంపెనీలు, క్లినికల్ ల్యాబ్స్ ప్రైవేటు ఆసుపత్రులు వస్తాయని తెలిపారు. ఫిర్యాదు స్థానిక అధికారులకు నేరుగా లేదా సంఘం ద్వారా ఇవ్వవచ్చని పేర్కొన్నారు.



జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ కమిషన్, రాష్ట్రస్థాయిలో రాష్ట్రకమిషన్, జాతీయ స్థాయిలో నేషనల్ కమిషన్ ఉంటాయని, రూ . కోటి లోపు కేసులను డిస్ట్రిక్ట్ కమిషన్ కు, రూ. కోటి నుండి రూ. 10 కోట్లకు వరకు రాష్ట్ర కమిషన్, రూ. 10 కోట్లపైన నేషనల్ కమిషన్ కు నేరుగా లేదా పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తూనికలు, కొలతలలో మోసాలు, నాణ్యత లేని వస్తువులు, అధిక ధరలు, కల్తీలు, బ్లాక్ మార్కెటింగ్, మోసపూరిత ప్రకటనల నుంచి రక్షించబడాలంటే వినియోగదారుల హక్కులను తెలుసుకోవాలని స్పష్టం చేశారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్లు 1800114000 లేదా 1915, అలాగే వాట్సాఫ్ నంబర్ 8800001915, రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్లు 18004259339 లేదా 1967లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, వినియోగదారుల సంఘం రాజన్న సిరిసిల్ల ప్రెసిడెంట్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.



## రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**ఆరెంద - వెంకటాపూర్ రోడ్డు విస్తరించాలని ఆదేశం**

మంథని, మార్చి 14 (ప్రజా జ్యోతి)మంథని – కాటారం ప్రధాన రహదారిపై ఆరెంద గ్రామ మూలమలుపు పెద్దగా వెడల్పు చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్ ను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. మల్హర్ రావు మండల పర్యటన అనంతరం మంథని పట్టణానికి తిరిగి వస్తున్న సమయంలో అరెంద మూలమలుపు వద్ద రహదారి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆదివారం పేట నుండి అడవి సోమనపల్లి వరకు 45 కోట్ల నిధులతో చేపట్టిన రహదారి పనులను ఆయన పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో వెంకటాపూర్ నుండి దామరకుంట మధ్య ప్రజల సౌకర్యార్థం మధ్యలో వంతెన నిర్మాణం చేపట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మధ్యలో ఓ కూడలిని ఏర్పాటు చేయాలని, గ్రీనరీ ని ఏర్పాటు చేసే విధంగా రహదారి మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు.మూలమలుపు వద్ద ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా దూరం నుండి డివైడర్లను విశాలంగా నిర్మించాలని సూచించారు. భారీ వాహనాలు ఎలాంటి ఆటంకం లేకుండా వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

## కాంగ్రెస్ లో నాంపల్లి సింగిల్విండో చైర్మన్ చేరిక

**ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, మార్చి 14, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి సింగిల్విండో చైర్మన్ బీరెడ్డి సల్మాన్ రెడ్డి, డైరెక్టర్లు చిలివెరి సత్తయ్య, పాచవేని నాగరాజు సుమారు 20 మందితో గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామన్నారు.




## ఎస్ఐ ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



సుల్తానాబాద్, మార్చి 14 ( ప్రజా జ్యోతి ): బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ సి హెచ్ శ్రవణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ పోన్నామనేని బాలాజీ రావు పార్టీ ప్రెసిడెంట్ పురం ప్రేమ్ చందర్ రావు సుద్దాల సింగిల్ విండో చైర్మన్ మహిపాల్ రెడ్డి. గర్రెపల్లి సందీప్ రావు కనుకుల రాజా మల్ల రెడ్డి మార్కెట్ చైర్ పర్సన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గట్టుపల్లి ఎంపిటీసీ శీలం శంకర్ మాజీ ఎంపిటీసీ పల్ల శురేష్ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అరుణ్ గౌడ్ బిక్ష పతి. సర్వీస్ లతోపాటు తదితరులు ఉన్నారు.



## ఆరె కులానికి రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం కి వినతి

**కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు**

జమ్మికుంట,మార్చి14( ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో ఇతర కులాలకు ఏర్పాటుచేసినట్టుగా ఆరే కులానికి కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి వినతి పత్రం అందజేసినట్లు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు తెలిపారు..ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి 8 లక్షల ఆరె కులస్తులు ఉన్నామని తెలిపారు. అందరూ కుడా వ్యవసాయ ఆధారిత కుటుంబాలు గా, చిరు వ్యాపారస్తులు గా జీవిస్తున్నామని,16 కులాలకు ఇచ్చినట్టు గానే ఆరె కులానికి రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటుచేసి అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలాగ చేయూత నివ్వాలని వినతి పత్రం అందజేశారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, ప్రధాన కార్యదర్శి బలేరావు మనోహరావు, రాష్ట్ర నాయకులు అధర్, సండే నాగేశ్వరరావు,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు,డివిజన్ ఇంచార్జి ఇంగిలే ప్రభాకర్ శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బద్ది పోచమ్మ బోనాలు



కథలాపూర్, మార్చి 14(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలం లోని పోతారం గ్రామంలో బద్ది పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలో ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జలంధర్, ఎంపిటిసి పులి శిరీష, గ్రామస్థులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఖని లో నిరాశ్రయులకు అన్నదానం



గోదావరిఖని, మార్చి 14 (ప్రజా జ్యోతి): రామగుండం ఎం ఎల్ ఏ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్, దంపతుల వివాహ దినోత్సవన్ని పురస్కరించుకొని గురువారం రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి ప్రకాష్ గురువారం గోదావరిఖనిలో నిరాశ్రయులకు అన్నదానం చేశారు. స్థానిక బస్టాండ్ , జి ఎం ఆఫీస్ బస్ షెల్టర్,5 ఇంక్లైన్ , విఠల్ నగర్, పోస్ట్ ఆఫీస్ వద్ద ఉన్న నిరాశ్రయులకు, బిర్యానీ అండ్ వాటర్ బాటిల్స్ పంపిని చేశారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఎం ఎల్ ఏ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు కష్టపడుతున్నారని, రామగుండం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు కందునూరి రామసామి , మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం డి షకూర్, ఈర్ల రాజమల్లు, ములుకుంట్ల మౌనిక, శనిగారపు స్వాతి, యసాల శేఖర్ పాల్గొన్నారు.

# కుంభకోణాలు, అవినీతికి అడ్డాగా ఖని లేబర్ కార్యాలయం

**కుంభకోణాలు, అవినీతికి అడ్డాగా**
**ఖని లేబర్ కార్యాలయం**
**విజిలెన్స్ విచారణ జరపాలి : మద్దెల దినేష్**




గోదావరిఖని, మార్చి 14 (ప్రజా జ్యోతి) : గోదావరిఖని కార్మిక శాఖ కార్యాలయం అవినీతి, అక్రమాలు, లంచగొండి అధికారులకు దళారులకు కేరాఫ్‌గా మారి పోయిందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆరోపించారు. లేబర్ కార్డు మంజూరు, లేబర్ కార్డుదారులకు లబ్దిని మంజూరు చేసే ప్రక్రియలో లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డు అధుపులేకుండ అందినకాడికి అమాయ కుల నుంచి దండుకుంటున్నారని ఆరోపించారు. అడిగి నంత డబ్బులిస్తే చాలు అర్హత కాకున్నా లేబర్ కార్డు జారీ చేస్తున్నారని, లేబర్ కార్డుల మంజూరు వ్యవహారంలో అనేక అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నప్పటికి పట్టించుకున్న నాధుడే కరువయ్యారని వాపోయారు. లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మిక కుటుంబాలకు వివిధ రూపాల్లో ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనం కలిగిస్తున్నప్పటికి, ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరాలంటే ఏఎల్‌వో సంతకం తప్పనిసరి అవుతోందని, కార్మికుడిగా పేరు నమోదు చేయించుకున్న వారికి పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు చనిపోతే రూ.6 లక్షల 30 వేలు, శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే రూ.4లక్షలు వర్తిస్తుంది. సాధారణ మరణమైతే రూ.1.30లక్షలు, పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు 50 శాతం అంగవైకల్యం పొందిన కార్మికులకు రూ.4లక్షల పరిహారం వర్తిస్తుందని ,కార్మికుడు పని ప్రదేశంలో చనిపోతే అంత్యక్రియల నిమిత్తం రూ.30వేలు మృతుడి కుటుంబానికి అందజేస్తారని, కార్మికురాలు, కార్మికుడి భార్య, లేదా ఇద్దరు బిడ్డలకు ఈ సదుపాయం ఉంటుందని,ఏదైనా ప్రభుత్వాస్పత్రిలో కాన్పు అయితే రూ.30 వేలు ఇస్తారని, ఈ సదుపాయం రెండు కాన్పుల వరకు వర్తిస్తుందని తెలిపారు. ముందుగా కార్మిక శాఖలో పేరు నమోదు చేయించుకోవాలని, ఈ పథకం కింద రిజిష్టర్ అయిన అవివాహిత మహిళా కార్మికురాలు, కార్మికుడి ఇద్దరు కుమార్తెలకు ఈ పథకం వర్తిస్తుందని ,కార్మికుడి కుమార్తె వివాహ సమయంలో రూ.30వేలు ఆర్థిక సాయం అందుతుందని,పెళ్లి, వయస్సు, ధ్రువీకరణ పత్రం, ఫొటో, వివాహ ధ్రువీకరణ పత్రం సహాయ కార్మిక అధికారికి అందజేస్తే ఈ నగదు అందజేస్తారని, ఈ బీమా ప్రయోజనం చేకూరాలంటే అధికారుల సంతకాలు తప్పనిసరి అవుతోందని,ఇదే అదునుగా ధ్రువీకరణ పేరుతో అధికారులు, దళారులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు అనేక ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.లేబర్ అధికారికి ఒక పది మంది వరకు పనిచేసే ఇతర దళారులను ఏర్పాటు చేసుకొని అందిన కాడికి దండుకుంటున్నారని విమర్శించారు.పని ప్రదేశంలో కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం నుండి వచ్చే రూ.6లక్షల 30వేలు వస్తె వాటికి లేబర్ అధికారికి సిబ్బందికి రూ.2లక్షల నుండి రూ.3లక్షల వరకు పైగానే ముట్ట చేపాల్సిందేనని, లేకుంటే వారికి ఒక్క రూపాయి కూడా మంజూరు కావడం లేదని, అనేక ఆంక్షలు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆక్షేపించారు. కార్మికుడికి శాశ్వత అంగవైకల్యం పొందితే ప్రభుత్వం నుండి రూ.4లక్షల వస్తె లేబర్ అధికారికి సిబ్బందికి రూ.2లక్షలకు పైగా చెల్లించాల్సిందేనని, సాధారణంగా మరణమైతే రూ.లక్ష 30 వేల వస్తె అందులో రూ.30వేల కు పైగా లంచం ఇవ్వాల్సిందేనని, లేబర్ కార్యాలయం లో జరుగుతున్న అవినీతి లీలలు త్వరలో బయటకు వస్తాయని, కనీసం ఈ కార్యాలయం ఎక్కడ ఉందని కూడా ప్రజాప్రతినిధులకు తెలియని పరిస్థితి ఉండడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. 2022 నుండి 2024 వరకు జరిగిన డెత్ కేసులు, లేబర్ కార్డులు, ప్రమాదం సాధారణ మరణాల క్లైమ్ ల పై సమగ్ర విజిలెన్స్ విచారణ జరిపించాలని, లేబర్ అధికారులు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో భారీ కుంభకోణం జరుగుతుందని, ఈ విషయంపై కుంభకోణం పై త్వరలో విజిలెన్స్ అధికారులను కలుస్తామని , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ పెద్దపల్లి, జిల్లా కమిషనర్ ఆఫ్ లేబర్ కరీంనగర్ తో పాటు జిల్లా కలెక్టర్ రాష్ట్ర లేబర్ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని మద్దెల దినేష్ హెచ్చరించారు.

## నూతన సహకార సంఘ కార్యాలయం ప్రారంభం

**సొసైటీ ఆదాయం లెక్కలు తెలపండి**
**వివరాలు తెలుపకుండానే 50 లక్షల**
**రుణం తీసుకోవడం విడ్డురం**
**నిధుల దుర్వినియోగం జరిగిందని ఫిర్యాదు**



మల్లాపూర్ మార్చ్14,ప్రజాజ్యోతి: మల్లాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం, ఎరువుల గోదాన్ని సహకార సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరి రవీందర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ..దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని అన్నారు. అనంతరం కెడిసిసి బ్యాంక్ భావన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాగా మల్లాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఆదాయ వ్యయాలలో అవకతవకలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోండూరి రవీందర్ రావు కి మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు మొరపు గంగరాజం ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలోని సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై వచ్చే కమిషన్ తెలుపక పోవడం ఓ ప్రశ్నగా మిగిలిందని వారు పేర్కొన్నారు. అంతే కాకుండా నిర్మించిన ఎరువుల గోదానికి, సొసైటీ కార్యాలయానికి ఎంఎస్సి పథకం నాబార్డ్ వారి నుండి 50లక్షలపై రుణం తీసుకోవడం విడ్డురంగా ఉందని అన్నారు. ఆదాయ, వ్యయానికి సంబంధించి సొసైటీ అధ్యక్షులు అలాగే సిబ్బంది ఎలాంటి వివరాలు తెలుపకుండా 50 లక్షల రుణం తీసుకున్నారని అధికారులు విచారణ జరిపి అధ్యక్షుడు, సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్ర సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో తెలియాల్సి ఉంది.

## మారుమూల గ్రామాల్లో రోడ్ల మరమ్మతుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజాజ్యోతి), మార్చి 14 : మారుమూల గ్రామాల్లో రోడ్ల మరమ్మతుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని లక్ష్యం పురం గ్రామం నుండి ఓదెల మండలం నాంసానిపల్లె గ్రామం వరకు రూపాయలు మూడు కోట్లతో చేపట్టే బీటి రోడ్డు పనికి ఆయన గురువారం రోజున శంకుస్థాపన చేశారు అనంతరం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి ఎంపీటీసీ రావి సదానందం పెగడపల్లి మాజీసర్పంచ్ సుజాత రమేష్ఓదెలకాల్వ శ్రీరాంపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు





## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో జాతీయ పై దినోత్సవ వేడుకలు

రుద్రంగి, మార్చ్ 14 ప్రజా జ్యోతి: రుద్రంగి మండల కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం జాతీయ పై దినోత్సవం సందర్భంగా పాఠశాలలో గణిత ఉపాధ్యయులు గణితం పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల అవరణాలో విద్యార్థులచే పై (π) ఆకృతి చేయించారు. ప్రిన్సిపల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ ప్రతి మనిషికి గణితం అనేది ప్రతి రోజు ఏదో ఒక రూపకంగా ఉపయోగపడుతుంది అని అన్నారు. కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ గణితం పట్ల భయం లేకపోతే ప్రతి విద్యార్థికి గణితం చాల సులభం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఏర్రం గంగనర్సయ్య, పడాల సురేష్,ఉపాధ్యయులు రమేష్, సుజన్, విజయ్ కుమార్, విజయ్ చందర్,సునీల్ కుమార్, రాము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### తక్కళ్లపెల్లి హత్య ఘటనలో గాయపడ్డ వృద్ధుడు మృతి

మల్యాల, మార్చి 14 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం తక్కళ్లపెల్లి లో మార్చి 4 న ప్రేమికుడు మహేష్ యువతి కుటుంబం పై కత్తి తో దాడి చేసి ఘటనలో గాయపడ్డ వృద్ధుడు నర్సయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు.యువతి కుటుంబ సభ్యుల దాడిలో మహేష్ సంఘటన స్థలంలోని మృతి చెందాడు.మార్చ్ 4 తేదీ సోమవారం మహేష్ మధ్యాహ్నం తక్కలపల్లి లోని యువతీ ఇంటికి వెళ్లి యువతి కుటుంబ సభ్యులు మహేష్ తో వాగ్వాదానికి దిగారు గొడవ కాస్త తీవ్ర ఘర్షణకు దారి తీయగా మహేష్ కత్తితో యువతి తల్లి,తాతపై దాడికి దిగాడు యువతి కుటుంబ సభ్యులంతా ముకుమ్మడిగా మహేష్ పై దాడి రాళ్లతో కొట్టి చంపారు.

# మంథని నియోజకవర్గంలో అర్ధరాత్రి ఐటీ మంత్రి సుడిగాలి పర్యటన

### పలుచోట్ల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు





మంథని,మార్చి 14 (ప్రజా జ్యోతి): మంథని నియోజకవర్గంలో ఐటీ పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బుధవారం అర్ధరాత్రి దాటే వరకు పలు కార్యక్రమాలు పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. మల్లారం గ్రామంలో 2 కోట్ల 5 లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా పాలనాధికారి భవేశ్ మిశ్రాతో కలిసి ఆయన ప్రారంభించారు. మల్లారం గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,తాడిచర్ల గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో 16 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి,4 కోట్లతో చేపట్టనున్న విద్యుదీకరణ పనులకు,తాడిచర్ల నుండి గోపాల్పూర్ వరకు 40 లక్షలతో చేపట్టిన రహదారి నిర్మాణ పనులకు, 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారి నిర్మాణ పనులకు శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు. తాడిచర్ల గ్రామంలో 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 71 లక్షల వ్యయంతో నిర్మించిన తాడిచర్ల నూతన తాహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో 30 లక్షల 20వేల రూపాయల విలువగల చేపల విక్రయ ఆటోలను అలాగే 19.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న వైద్యాధికారి నివాస భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.అనంతరం మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన అనంతరం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నదని తెలిపారు. ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా నీటిపారుదల శాఖ అధికారులు కట్టు దిట్ట మైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లో పథకాలను అమలు చేస్తామని చెప్పాం, కానీ 48 గంటల్లోపే పథకాలను అమలు చేయడం ప్రారంభించాం. ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించాం,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాజీ పడకుండా ముందుకు సాగుతాం. అన్ని వర్గాల కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి గత మూడు నెలలుగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్న, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సహచర మంత్రులమంతా కృషి చేస్తున్నాం. కెసిఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు, బంగారు తెలంగాణ చేస్తా అన్న కేసీఆర్, ప్రజలకు మీరు ఏం చేశారు చెప్పాలి. డాక్టర్ పని డాక్టర్ చేయాలి, ఇంజనీర్ పని ఇంజనీర్ చేయాలి, డ్యాములు అయనే కడతాడు, మనుషులకు ఆపరేషన్లు ఆయనే చేస్తానడం విడ్డూరం. ప్రాజెక్టులో నీళ్లు నిలువ ఉండకూడదని చెప్పింది మేము కాదు, కేంద్ర ప్రభుత్వం నియమించిన డ్యామ్ సేఫ్టీ అధికారులు నీళ్లు ఉండకూడదు అని చెప్పారు. ప్రకృతి వైపరీత్యంతో సెప్టెంబర్ అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురవలేదు . భూగర్భ జలాలు తగ్గిపోవడానికి ఇది ఒక కారణం. ఆ సమయంలో బారసా ప్రభుత్వం అధికారంలో ఉంది. త్రాగునీటికి సంబంధించి ఈ రాష్ట్ర ప్రభుత్వం చివరికి ఇబ్బంది కలగడం చూడడానికి ప్రయత్నిస్తున్నాం. పది సంవత్సరాలు పరిపాలన ఉన్నవారు సహకరించాలి.ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారు. రాబోయే పార్లమెంటులో ఎన్నికల్లో టిఆర్ఎస్ కు బుద్ధి చెప్పండన్నారు.బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ఏ టీం, బీ టీంలు. ఇరు పార్టీలు పది సంవత్సరాలు చెట్టాపట్టాలు వేసుకుని నడిచారని అన్నారు.

## ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపెల్లి శరత్ కుమార్



జమ్మికుంట, మార్చి14( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర వైశ్యుల చిరకాల కాంక్ష అయిన ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జమ్మికుంట పట్టణానికి చెందిన వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపెల్లి శరత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి,శాలువా తో సత్కరించారు..

### వైశ్య కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు

ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు లెంకలపెల్లి శరత్ కుమార్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికీ ఆర్యవైశ్యులు రుణపడి ఉంటామని అన్నారు...వైశ్య కార్పొరేషన్ ప్రకటించడంతో ఆర్యవైశ్యులు అన్ని విధాలుగా ఎదగాలని పేద మధ్యతరగతి ఆర్య వైశ్యులు సమాజంలో ఎదిగి గౌరవ ప్రదంగా నిలవాలనే ఆశయంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వైశ్య కార్పొరేషన్ ప్రకటించడం అదృష్టం అని అన్నారు..ఆర్యవైశ్యులను అన్ని విధాలుగా ఆదుకోవాలని, వైశ్య కార్పొరేషన్ కి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని కోరినట్టు తెలిపారు... ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

## కోట్లాది రూపాయలతో సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్ మార్చ్ 14( ప్రజా జ్యోతి) రానున్న రోజులలో సుల్తానాబాద్ పట్టణాన్ని కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు గురువారం డి ఎం ఎఫ్ టి నిధులు రెండు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేయనున్న నాలుగు రహదారుల రోడ్డు నిర్మాణానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం నుండి రెండు కోట్ల నిధులతో డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి అధునాతనమైన రోడ్డును నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు ఇంకా సుల్తానాబాద్ మున్సిపల్ ను సుందరంగా తీర్చిదిద్దేందుకు సిసి రోడ్లు కోట్లాది రూపాయలతో నిర్మాణం చేస్తామన్నారు అంతేకాకుండా సుల్తానాబాద్ నుండి తరలిపోయిన అన్ని కార్యాలయాలను సుల్తానాబాద్ కు తీసుకువచ్చే బాధ్యత నాది అని విశ్రాంతిభవనాన్ని ఆధునీకరణ చేస్తానని హామీ ఇచ్చారు 25 లక్షలతో సిసి సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక చెరువు రోడ్ లో గురువారం పట్టణ ప్రగతి నిధులు 25 లక్షలతో నూతనంగా నిర్మాణం చేయనున్న సైడ్ డ్రైనేజీకి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ కౌన్సిలర్లు వరప్రదీప్ రాజయ్య గోపి చింతల సునీత రాజు సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ప్రకాష్ రావు దామోదర్ రావు అన్నయ్య గౌడ్ సాయిరి మహేందర్ చిలుక సతీష్ వేగోళం అబ్బయ్య గౌడ్ ఎంపీటీసీ మండల రమేష్ పన్నల రామన్న తోపాటు అమిరిశెట్టి రాజలింగం తిరుపతి తదితరులు పాల్గొన్నారు



## మంథని నుండి దిల్ సుఖ్ నగర్ ఏసీ బస్సును ప్రారంభించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని, మార్చి 14 (ప్రజా జ్యోతి)పెద్దపల్లి జిల్లా మంథని ప్రయాణ ప్రాంగణంలో మంథని నుండి దిల్ సుక్ నగర్ వరకు నూతన రాజధాని ఏసీ బస్సును ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం అర్ధరాత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని, మహాదేవపూర్, కాలేశ్వరం ప్రయాణ ప్రాంగణాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మూడు నెలల లోపే ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. నూతనంగా వెయ్యి బస్సులను వివిధ డిపోలకు అందజేసి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా చేశామన్నారు. 23 కోట్ల మహిళా మణులు డిసెంబర్ నుంచి నేటి వరకు బస్సులలో ప్రయాణించారని తెలిపారు.

## సారంగాపూర్ మండల్ సర్వసభ్య సమవేశం



బీరుపూర్ (సారంగాపూర్), మార్చి 14 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు కోలా జమున ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వివిధ శాఖలపై విస్తృతమైన చర్చ కోనసాగింది. వ్యవసాయం, ఉపాధి హామీ పథకం విద్యుత్ ఇరిగేషన్ మిషన్ భగీరథ రెవెన్యూ పంచాయతీ రాజ్ ఆరోగ్యం వివిధ రకాల శాఖల అధికారులు సమాచారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మనోహర్ రెడ్డి, తహశీల్దార్ రమేష్, ఎంపీడీఓ వెంకటేశం, వైస్ ఎంపీపీ సోల్లు సురేందర్, ఎంపీటీసీలు జోగినపల్లి సుధాకర్ రావు, భూక్య లావణ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పిన్నింటి అనుకృతి నీ అభినందించిన వివేకానంద పాఠశాల యాజమాన్యం

సుల్తానాబాద్ మార్చ్ 14( ప్రజా జ్యోతి) వివేకానంద పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పిన్నింటి అనుకృతి నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్స్ నిర్వహించిన ఆన్లైన్ పరీక్షలలో అధిక మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందుట పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అనుకృతిని వివేకానంద పాఠశాల చైర్మన్ కరస్పాండెంట్ భూసారపు సుజాత రవీందర్ ప్రిన్సిపాల్ కాసర్ల మధుసూదన్ రెడ్డి తదితరులు అభినందించారు ఈ సందర్భంగా నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ చైర్మన్ రణదీప్ సింగ్ జగ్పాల్ పంపించిన సర్టిఫికెట్ ఆఫ్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ను అనుకృతికి అందజేశారు ఈ సందర్భంగా అనుకృతి ప్రతిభను కొనియాడారు రానున్న రోజులలో అనుకృతి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాసర్ల మధుసూదన్ రెడ్డి తో పాటు కాలేజీ ప్రిన్సిపాల్ చందు వైస్ ప్రిన్సిపాల్ రజిత తదితరులు పాల్గొన్నారు

## కిశోరా బాలికలకు ఆహార పదార్థాలపై అవగాహన సదస్సులు



బీరుపూర్, మార్చి 14 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల్ మంగేల కండ్లపల్లి కోల్వాయి రంగసాగర్, రేకులపల్లి తదితర గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షంలో భాగంగా కిశోర బాలికలకు పోషకాహారం గురించి అవగాహన కలిగిస్తూ వారు తినే ఆహార పదార్థాలలో ఏ పోషకాలు ఉంటాయి అనేది వివరించడం జరిగిందని తెలిపారు. 11 నుండి 18 సంవత్సరాల లోపు ఎదిగే పిల్లలు కాబట్టి కాబోయే తల్లులు కూడ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగిందని అన్నారు. ఏఎన్ఎం కిశోర బాలికలకు రక్త పరీక్షలు చేసి వారికి ఐరన్ మాత్రలు ఇవ్వడం జరిగిందని రక్తము తక్కువ ఉన్నవారికి పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాచమర్ల నీలిమా, అంగన్వాడీలు సుమలత, విజయలక్ష్మీ, ప్రమీల, రేవతి, శిరీష, లక్ష్మీ, ఆధ్వర్యంలో నిర్వహించారు.

## బీరుపూర్ మండల్ సర్వసభ్య సమవేశం



బీరుపూర్, మార్చి 14 (ప్రజాజ్యోతి): బీరుపూర్ కేంద్రంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు మసర్తి రమేష్ అధ్యక్షతనలో నిర్వహించిన సమావేశంలో వివిధ శాఖలపై విస్తృతమైన చర్చ జరిగింది. ఉపాధిహామీ పథకం విద్యుత్ ఇరిగేషన్ మిషన్ భగీరథ రెవెన్యూ పంచాయతీ రాజ్ ఆరోగ్యం వివిధ రకాల శాఖల అధికారులు సమాచారాన్ని అందించారు. అనంతరం అభియాన్ పోషణపక్షం సరైన ఆరోగ్య సూత్రాలు పిల్లల ఎదుగుదల గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై నిర్వహించే కారేక్రమాల గురించి ఐసీడీఎస్ సూపర్వైజర్ రచామల్ల నీలిమా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లచ్చాలు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీటీసీలు అడెపు మల్లీశ్వరి, రంగు లక్ష్మణ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మరిమడ్ల గ్రామంలో ఎరువుల గోదాం ను ప్రారంభించిన ప్రభుత్వ విప్**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**కోనరావుపేట మండల పరిధిలోనికి, బ్రిడ్జిలు లింక్ రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తాం.**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**



కోనరావుపేట మార్చి 14 (ప్రజాజ్యోతి): పేద ప్రజల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కోనరావుపేట మండలం వెంకట్రావుపేట్, కొండాపూర్, నిమ్మపల్లి,మరిమడ్ల, కొలనూరు, నాగారం, గ్రామాల్లో పర్యటించారు.ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా వెంకట్రావుపేట, కొండాపూర్ గ్రామానికి చేరిన ప్రభుత్వ విప్ కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.గ్రామంలోని మున్నూరు కాపు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఆయా గ్రామాలలో పరిధిలో పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో 25 లక్షల వ్యయంతో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన ఎరువుల గోదాం ను ప్రారంభించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో రాగానే పేదల సంక్షేమం కొరకు,ఇప్పటికే పలు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు.ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల్లోనే మహిళామనులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు.గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని,గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రేస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రేస్ ప్రభుత్వానిదన్నారు.రైతులకు ఎరువుల గోదాంలు ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.గతంలో కలెక్టర్ తో సమావేశ సందర్భంగా గోదముల సంఖ్యను పెంచాలని సూచించడం జరిగిందన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల్లో ఉన్నటువంటి 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకుందన్నారు.వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ,టీ స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, కొలనూరు సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు, డిస్టిక్ కోఆపరేటివ్ ఆఫీసర్ బుద్ధ నాయుడు, మాజీ సర్పంచ్ మాట్ల అశోక్, సింగిల్ విండో డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాజు కుటుంబానికి నిత్యవసర సరుకులు 25 కిలోల బియ్యం అందజేసిన

**ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్**

సుల్తానాబాద్ మార్చ్ 14( ప్రజా జ్యోతి) ఇటీవలే సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మంద రాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబానికి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ బుధవారం 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను వారి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మంద రాజు చిన్న వయసులో మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో కెక్కర్ల శ్రీనివాస్, బండి సంపత్, బత్తిని.కృష్ణ తో పటు పలువురు పాల్గొన్నరు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి -14:జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుండి మార్చి 14 వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించడం లో విధులు నిర్వర్తించిన అధికారులందరిని ఆమె అభినందించారు. మొత్తం 24 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రతి పరీక్షా సెంటర్లో పోలీసు బందోబస్తు కల్పించి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించినట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## కొండగట్టులో మొదటిరోజు పవిత్రోత్సవాలు



మల్యాల, మార్చి 14 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు దేవస్థానంలో ఆలయ సంప్రదాయాల ప్రతి సంవత్సరం ప్రకారం నిర్వహించే పవిత్రోత్సవాలు మొదటిరోజు గురువారం తెల్లవారు జామున ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. తిరుమంజనం,ఆరాధన,పవిత్ర ఆహ్వానం,పుణ్యాహ వచనం, కంకణ ధారణ,రుత్విక్ వరుణం,యాగశాల ప్రవేశం,స్థాపిత దేవతార్చన,అగ్ని ప్రతిష్ట,హవనం,స్వామి వారికి అభిషేకం, అర్చన,మహా నివేదన,మంత్ర పుష్పం,తీర్థ ప్రసాద వితరణ జరిగాయి.రాత్రి విశ్వక్షేన ఆరాధన,పుణ్యాహవచనం, అంకురారోహణ,అఖండ దీప స్థాపన తదితర ప్రత్యేక పూజాది కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేద పండితులు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మారుతి స్వామి, అంజయ్య,జితేంద్ర స్వామి,చిరంజీవి స్వామి,వేద పండితులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు



## గంభీరావుపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం



గంభీరావుపేట మార్చి 14 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయం అన్ని కులాల వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం గర్వకారణమని గంభీరావుపేట మండల అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బడుగు బలహీన వర్గాల వారికి వెనుకబడిన తరగతుల వారికి ఇది ఒక సువర్ణ అవకాశమని దీనిని అందరూ తప్పకుండా సదు వినియోగం చేసుకోవాలని వారు చెప్పారుఅలాగే ఎన్నో ఏళ్లుగా పేదవారికలను ఒక్కొక్కటిగా ఎలక్షన్ల సమయంలో ఆరు గ్యారెంటీల పథకాలతో ముందుకు వస్తూ ఇంకా పేదవాళ్లకు అవసరం ఉన్న ఏదైతే నిజమైన పేదవారికి ఏ పథకం అందుతుందో అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన యొక్క నిర్ణయాన్ని అలాగే వారి యొక్క పూర్తి సమయాన్ని పేదల పక్షాన ఉంటూ వారి వారికి ఆర్థికంగానూ, సంపూర్ణ ఆరోగ్యపరంగాను ఎదగాలని అలాంటి ఆలోచనలను నాయకుడు అయినటువంటి రేవంత్ రెడ్డి కి ప్రజలు రుణపడి ఉంటారని గంభీరావుపేట మండల కేంద్రంలో అన్ని కుల సంఘాలతో ఈరోజు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అన్ని కుల సంఘాలఅధ్యక్షులతో పాలాభిషేకం చేసి అనంతరం టపాసులు కాల్చి ఆనందం వ్యక్తపరిచారు. ఇలాంటి నాయకుడు ఉన్నన్ని రోజులు పేద ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోవు కాలాల్లో కూడా తెలంగాణ రాష్ట్రానికి దేశంలోనే మొదటి స్థానంలో ఉంచడానికి ప్రయత్నిస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి కి గంభీరావుపేట కాంగ్రెస్ మండల పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి హమీద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, గంభీరావుపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాపాగారి రాజా గౌడ్, స్థానిక సర్పంచ్ కటకం శ్రీధర్, ఎంపిటిసి పరశురాములు, కొత్తపల్లి మాజీ సర్పంచ్ రాజా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రారెడ్డి, లచ్చయ్య, రాజిరెడ్డి, ఓరుగంటి నర్సింలు, మెడ భాస్కర్, ఎర్ర నరసయ్య, ఉస్ ప్రతుల్లా , పంతం సురేష్, అజ్మీరా భాస్కర్ నాయక్, లచ్చయ్య, కోట భూమయ్య వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శాలపల్లి- ఇందిరానగర్ లో జోడి నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

జమ్మికుంట, మార్చి14( ప్రజా జ్యోతి): హుజురాబాద్ మండలంలోని శాలపల్లి -ఇందిరానగర్ గ్రామంలో నేడు శుక్రవారం రోజున జోడి నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట 11:30 ఉందని మాజీ సర్పంచ్ కోడిగూటి శారదా- ప్రవీణ్ తెలిపారు.. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోడిగూటి శారదా- ప్రవీణ్ మాట్లాడుతూ శాలపల్లి -ఇందిరానగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జోడి నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించబడుతుందని ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలు ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని నాగేంద్ర స్వామి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## సీఎం, మంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పలాభిషేకం

సుల్తానాబాద్ మార్చ్ 14( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన కొద్ది కాలంలోనే వైశ్యకార్పరేషన్ ఏర్పాటు కు ఆమోదం తెలిపింది.ఇటీవల నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ఆమోదం తెలుపడంతో సుల్తానాబాద్ మండల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణారావు చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, మండల, యువజన ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో కొమురవెల్లి రామ్మూర్తి, కొమురవెల్లి భాస్కర్, పల్ల శ్రీనివాస్, ఎల్లంకి రాజన్న, కాసం రామన్న,అనుగం వెంకటరాజం, అల్లంకి లింగమూర్తి, పల్లా కిషన్, పల్లా సుధాకర్,అల్లంకి ఆనందం , అల్లంకి సత్యనారాయణ, అల్లంకి అరుణ్,అల్లంకి హరీష్ కుమార్,కాసం సత్యనారాయణ,మాడూరి ప్రసాద్ ,నగునూరి రాజేంద్ర ప్రసాద్, సిరిపురం రమేష్,అయితు రమేష్,రామిడి రవీందర్,శివనాత్రి ప్రసాద్, సముద్రాల విష్ణు,ఎలుగూరి సురేష్, పల్లా సురేష్,బొడ్ల శ్రీనివాస్, అల్లంకి అశోక్,పల్లా భగవాన్,కొమురవెల్లి హరిష్ , మినుపాల ప్రకాష్ రావు, గాజుల రాజమల్లు , బిరుదు కృష్ణ.అంతటి అన్నయ్య గౌడ్,దన్నమనేని దామోదర రావు, చిలుక సతీష్,సాయిరి మహెందర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి కేకే మహేందర్ పరామర్శ



సిరిసిల్ల, మార్చి 14, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని బివై నగర్ లో రెండు రోజుల క్రితం అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకున్న తడుక శ్రీనివాస్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు గడ్డం నరసయ్య, చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనె ఎల్లప్ప, పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ, ఎల్లే లక్ష్మీ నారాయణ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

మొదటిపేజీ తరువాయి

మూడున్నర కోట్లు మంజూరు చేయించానని పేర్కొన్నారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూస్తానని తెలిపారు. విద్యకు సీఎం రేవంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, పాఠశాలల సమాగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్లు, టాయిలెట్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా సేవలందించేందుకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రధానంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలల్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించామని చెప్పారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మన గుర్తి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన కాయిత యాదగిరి రెడ్డిని మంత్రి ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ అమరేంద్ర, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ గంగాధర్, ఎంపీటీసీలు జంపాల సంతోష్, లంక దాసరి అరుణ, ఓదెలు, చాంద్ పాషా, మల్లేశం, ఎంపీడీవో యాదగిరి, తహసిల్దార్ మంజుల, నాయకులు సుధాకర్, గుండారపు శ్రీనివాస్, కిష్టయ్య భాస్కర్ రెడ్డి, రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



జ్యోతి నగర్ , (ప్రజా జ్యోతి), మార్చి 14: రామగుండం నియోజకవర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులచే తహసిల్దార్ రామగుండము కార్యాలయములో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, బి.ఎల్. ఓ ల ఇంటి-ఇంటి సర్వే, నూతన ఓటర్ కార్డుల పంపిణి ఇట్టి అంశాలపై పార్టీ ప్రతినిధులతో చర్చించారు. ఇట్టి కార్యక్రమములో రామగుండం మున్సిపల్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్, డిప్యూటీ తహసిల్దార్లు ఎం. తిరుపతి, ఎన్. విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ కుట్టే బాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు.యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, పాఠశాలల్లో చేపట్టాల్సిన కనీస సదుపాయాల పనులకు వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేస్తామని , అమ్మ పాఠశాల కమిటీలు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేస్తూ పనులు క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాం అందించడం కోసం ఇప్పటికే కొలతలు తీసుకున్నామని, శ్వసక్తి మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫారం కుట్టే బాధ్యత అప్పగిస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో చర్చించి పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర టైలరింగ్ లో ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ ప్లేస్ చేయాలని, సకాలంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందే విధంగా అవసరమైన సహకారం మహిళా సంఘాలకు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వారం ఏకరూప దుస్తుల కుట్టు పురోగతిని పరిశీలించాలని, ప్రతి విద్యార్థి సైజులను పక్కాగా తెలుసుకొని దానికి అనుగుణంగా ఏక రూప దుస్తులు కుట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం కల్పించవద్దని కలెక్టర్ అన్నారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ల పునరుద్ధరణ, బాలికలకు అదనపు టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీటి సౌకర్యం కల్పించడం, విద్యుత్ వంటి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, సి.పి.ఓ.గంపా రవీందర్, మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నాగలైశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మూద్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిజాయితీగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి..

సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లఘనల పై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు ఫ్లెయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ (ఏఈఓ)లతో సమీక్షించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి మాట్లాడుతూ, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం మనమంతా భారత ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, మనం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, మన పారదర్శకత ప్రతి అంశంలో స్పష్టంగాకనిపించాలని , ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీను గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, సి-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విధుల్లో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వలెన్స్ బృందాలు నగదు ,ఇతర ఆభరణాలు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శించ వద్దని సూచించారు. ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే మన లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు. వీడియో సర్వేలెన్సు బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు ఎన్నికల నేపథ్యంలో జరిగే ప్రతి రాజకీయ సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, కుర్చీలు, స్టేజి, సౌండ్ ఏర్పాట్లు , భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని అన్నారు.అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడం, ఖర్చు పై నివేదిక తయారు చేసే విధానం పై పి.పి.టి. ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్,ఎన్నికల మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి , అసిస్టెంట్ ఎన్నికల వ్యయపరిశీలకులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్, వీడియోసర్వేలెన్సు, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, అసిస్టెంట్ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ కమిటీలచే పాఠశాలలో మౌలిక వసతుల కల్పన

- **ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు**
- **జూన్ 10 లోపు పాఠశాలలో కనీస సదుపాయాల కల్పన పూర్తి చేయాలి**
- **యూడిఐఎస్ఈ 2023 డేటా ప్రకారం చేపట్టాల్సిన పనులకు పరిపాలన అనుమతులు వెంటనే మంజూరు**
- **ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



కరీంనగర్, మార్చి 14, (ప్రజాజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వస్తువులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సి.ఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫార్మలు కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలు కుట్టే సామర్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ అందించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పన, బాలికల కొరకు టాయిలెట్లు, త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన, పాఠశాల పరిదిలో సానిటేషన్ పనుల నిర్వహణ, విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు సోలార్ ప్యానల్ల ఏర్పాటు, పాఠశాల మొత్తం నిర్వహణ మరియు యూనిఫారంలు కుట్టడం వంటి 10 పనులను మౌలిక వసతులు అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సిఎస్ తెలిపారు. సంబంధిత గ్రామ ఆర్గనైజేషన్, ఏరియా లెవల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అమ్మ ఆదర్శ పాటశాల కమిటీకి చైర్పర్సన్గా మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కమిటీకి మెంబర్ కన్వీనర్గా ఉంటారని, గ్రామం లేదా వార్డులో రెండు లేదా అంతకంటే ఎక్కువ విలేజ్ ఆర్గనైజేషన్లు / ఏరియా లెవల్ ఫెడరేషన్లు ఉన్నట్లయితే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చైర్పర్సన్ పాత్రను ఏటా రొటేషన్ ప్రాతిపదికన గ్రామ సంస్థలు /ఏరియా స్థాయి సమాఖ్యల అధ్యక్షులకు అప్పగిస్తారని. 1వ సంవత్సరంలో, పాఠశాలకు భౌగోళికంగా సమీపంలో ఉన్న గ్రామ సంస్థ/ఏరియా స్థాయి సమాఖ్య అధ్యక్షుడు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల అధ్యక్షుడిగా ఉంటారని తెలిపారు.. యూ.డి.ఐ.ఎస్.ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్య కు అప్పగించాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ అధికారులను మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలుగా కలెక్టర్ నియమించాలని, సదరు ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలను జిల్లా సమాఖ్య కు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్య కు కేటాయించాల్సి ఉంటుందని, డి ఎం ఎఫ్ టి, ప్రత్యేక అభివృద్ధి నిధులు, నరేగా నిధులను వినియోగించుకొని పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయల వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్ష కు పైగా పనులకు ఎం బుక్ లను పరిశీలించే జిల్లా కలెక్టర్ చెలింపులు చేస్తారని, అవసరమైన నిధులు కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీదర్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, ప్రణాళిక అధికారి కొమరయ్య, ఎడి మైన్స్ రామాచారి, బిసి సంక్షేమ అధికారి ప్రకాశ పాల్గొన్నారు.